క్లుప్తంగా

మైక్ సెట్ బహూకరణ



చెన్నారావుపేట : మండలంలోని శంకరంతం డాకు చెందిన భూక్యా లింగంనాయక్ హను మాన్ స్వాములకు మైక్‌సెట్‌ను శనివారం బహూకరించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి మాట్లాడు తూ..రూ.13వేల విలువ చేసే మైక్‌సెట్ స్వాములకు బహూకరించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శోభన్‌నాయక్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి విరాళం

సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేటలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి పర్వత గిరి మండలం మూడెత్తుల తండాకు చెందిన మూడు జాన్సీబాయ్ విరాళం అందించారు. శనివారం ఆలయం అభివృద్ధికోసం తమ వం తుగా రూ.10,116లు కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతుల ప్రభాకర్, నాయకులు జనగాం శ్రీనివాస్, రమేష్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌తో పాటు తదితరు లు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి



నర్సంపేటరూరల్ : నర్సంపేట పట్టణంలోని కాకతీయ నగర్‌కు చెందిన ప్రభుత్వ పాఠశాల భూమిని కొందరు కబ్జా చేసేందుకు యత్నిస్తు న్నారు. ఆ భూమిని కాపాడాలని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు అన్నారు.ఈ మేరకు నర్సంపేట తహసీల్దార్ రాంమూర్తికి శనివారం వినతిపత్రాన్ని అందిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం పట్టణంలో కాకతీయ నగర్ ప్రభుత్వ పాఠశాల మూతపడింది. దీంతో ఆ పాఠశాలకు సంబంధించిన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, తక్షణమే ఆ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు.

గుండెపోటుతో వాటర్‌మన్ మృతి



రఘు(ఫైల్)

సంగెం : మండలంలోని చింతలపల్లి గ్రామపంచాయతీలో వాటర్‌మన్(ఎంపీ డబ్ల్యూ) గా పనిచేస్తున్న దుబ్బ రఘు(34) గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. చింతలపల్లి గ్రామపంచాయతీలో రఘు తాత యాకయ్య, తండ్రి యాదగిరిలు జీపీ వర్కర్లుగా పనిచేశారు. వారి తర్వాత రఘు 2010నుంచి జీపీలో పనిచేస్తున్నాడు.

తలకొరివి పెట్టిన కూతురు

రఘుకు భార్య వెన్నెల, ఇద్దరు కూతుళ్లు శ్రీవల్లి, స్వాతిక ఉన్నారు. కుమారుడు లేక పోవడంతో పెద్ద కూతురు శ్రీవల్లి తండ్రి రఘుకు తల కొరివి పెట్టడంతో కన్నీటి పర్యంతం అయ్యారు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలు..



అనసూర్య(ఫైల్)

వర్ధన్నపేట : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఓ వృద్ధురాలు చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. వర్ధన్నపేట ఎస్సై రామారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన పెద్దూరి అనసూర్య(76) ఈ నెల 25న కుమ్మరిగూడెం రోడ్డు వద్ద ఉన్న ఓ కుటుంబాన్ని కలిసి తిరిగి నడుచుకుంటు వస్తోంది. ఈక్రమంలో కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన భూక్యా నాన్య అనే వ్యక్తి తన ద్విచక్రవాహనం పై అతి వేగంగా వస్తూ రోడ్డుపై నడిచి వస్తున్న అనసూర్యను అదుపు తప్పి ఢీ కొట్టడంతో ఢీకొట్టాడు. ఆమెకు తీవ్రగాయాలు కాగా వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పి చికిత్స పొందుతుండగా శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందింది. మృతురాలి కుమారుడు ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

అంత్యక్రియలకు వచ్చి అనంతలోకాలకు..



రాజు(ఫైల్)

ఐనవోలు: సంగెం మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన గోనె రాజు(33) భార్య అమృతతో కలిసి బంధువు అంత్యక్రియలకు ఐనవోలు మండలం నాగపురం వచ్చాడు. అంత్యక్రియల తర్వాత స్నానం చేయడానికి రాజు బంధువులతో పాటు శివారులోని బొలి చెరువు వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలుజారి లోతైన గుంటలో పడిపోగా ఈత రాక ఊపి రాడక మృతిచెందాడు. రాజు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గుగులోత్ వెంకన్న తెలిపారు.

పౌరహక్కుల రక్షణకు కృషి



వర్ధన్నపేట: మాట్లాడుతున్న తహసీల్దార్ రవిచంద్రారెడ్డి



సంగెం: గవిచర్లలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : గ్రామాభివృద్ధికి అందరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కోడారి రవి అన్నారు. నర్సంపేట మండలంలోని రామవరం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ సూచనలు, సలహాలు చేస్తూ ముందుకు సాగాలన్నారు. అందరి అభిప్రాయాల మేరకే అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అంటరానితనం నిర్మూలించేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ఉమారాణి, ఎస్సై రవీందర్, ఐకేపీ ఏపీఎం మహేందర్, ఉపసర్పంచ్ విమల శంకర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : పౌరహక్కుల రక్షణకు కృషి చేస్తామని నాయబ్ తహసీల్దార్ సృజన్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని వేపచెట్టుతండాలో శనివారం పౌరహక్కుల దినోత్సవ(సివిల్ రైట్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత కాలనీల్లో ఎలాంటి సమస్యలు పేరుకుపోయినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతీ నెల 30న పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు నిర్మూలించడానికి సహకరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌ఐ సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలు అన్ని రంగాల్లో రాణించాలి: తహసీల్దార్ డీఎస్. వెంకన్న

నెక్కొండ : ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకొని ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా రాణించాలని తహసీల్దార్ డీఎస్. వెంకన్న అన్నారు. మండలంలోని టేకులకుంట తండా (టీకే తండా)లో శనివారం పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలు (అట్రాసిటి) నిర్మూలనపై గ్రామస్తులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మాలోత్ విజయ, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఏపీఎం శ్రీనివాస్, ఏపీఓ జాకబ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హేమలత, ఆర్‌ఐ నరేందర్, దళిత సంఘాల నాయకులు ఈదునూరి వెంకటేశ్వర్లు, మాంకాల యాదగిరి, ఈదునూరి వెంకన్న, ఆశ వర్కర్లు, తండావాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు సమానంగా అందాలి

సంగెం : రాజ్యాంగ ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా అందాలని జెడ్పీటీసీ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గవిచర్లలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావంతులైన దళితులు తమ హక్కులు తెలుసుకుని వాటిని పొందాలన్నారు. గ్రామంలోని ప్రజలంతా కులమత వర్గ విభేదాలు లేకుండా కలిసి మెలసి ఉంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ గూడ సంపత్‌రెడ్డి, ఆర్‌ఐ శారద, నాయకులు బాషిపాక సదయ్య, రాములు, యాకూబ్, సాంబయ్య, సుమన్. హరిష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

వర్ధన్నపేట : ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలని వర్ధన్నపేట తహసీల్దార్ రవిచంద్రారెడ్డి అన్నారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని బొక్కలగూడెంలో సర్పంచ్ ఆకుల వెంకటనారాయణ అధ్యక్షతన తహసీల్దార్ పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. పౌరులందరికి రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు. స్వేచ్ఛ అవకాశాలు అనేది కేవలం కొంత మందికి, కొన్ని వర్గాల వారికి కాకుండా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించేలా పౌరహక్కులు ఉన్నాయన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఆకేరు వాగు పరివాహక ప్రాంతంలో పంట భూములను ధ్వంసం చేస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిని నియంత్రించి అక్రమ రవాణాను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



నెక్కొండ: మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకన్న



నర్సంపేట రూరల్ : మాట్లాడుతున్న సర్పంచ్ రవి

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

వరంగల్(పర్వతగిరి) : ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తహసీల్దార్ కోమి అన్నారు. మండలంలోని రోళ్లకల్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కోమి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కృషికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యుత్ మీటర్లు అమర్చుకొని ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ మీటర్లను అమర్చుకోవడం వల్ల ప్రమాదం వాటిల్లితే రూ.5లక్షల ప్రమాద బీమా ఉంటుందని అన్నారు. అంటరానితనం నిర్మూలనకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఎం కృష్ణమూర్తి, ఏపీఓ సుశీల్‌కుమార్, సర్పంచ్ రాంమోహన్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియామకం



నియామక పత్రం అందజేస్తున్న మాధవరెడ్డి

దుగ్గొండి : యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పానకల్ గ్రామానికి చెందిన కొత్తకొండ రవివర్మ, అడవిరంగాపురం గ్రామానికి చెందిన పుప్పాల కృష్ణ నియామకం అయ్యారు. ఈమేరకు ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి శనివారం గిర్నిబావిలో నియామక పత్రాలు అందించారు. అనంతరం వారు మాట్లాడారు. మండలంలోని యువతను ఒక్కతాటిపైకి తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగే నర్సింగరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఇంద్రదేవ్, ఎడెల్లి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

వరంగల్(పర్వతగిరి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పెద్దపీట వేస్తోందని ఎంపీపీ లూనావత్ కమలపంతులు అన్నారు. ఈ మేరకు మండలంలోని అన్నారం, పెద్దతండాలో ప్రాథమిక సహకార సంఘం సొసైటీ కల్లెడ ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. గతంలో ఎప్పుడు కూడా మండలంలో పదుల సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోమి, పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌గౌడ్, రైతుబంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె షబ్బీర్‌అలీ, మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్‌కుమార్, సీఓ చింతకాయల సురేష్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, సర్పంచ్ లూనావత్ గణేష్, రైతులు పాల్గొన్నారు.

ఆరాధనోత్సవానికి ఆహ్వానం



అరూరి రమేష్‌కు పూలబొకేను అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు శ్రీపోతులూరి వీరబ్రహేంద్రస్వామి వారి ఆరాధనోత్సవాలకు శనివారం ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి పూలబొకేను అందించి ఆహ్వానించారు. నేడు(ఆదివారం) పట్టణంలో నిర్వహించే ఈ ఆరాధనోత్సవాలకు వచ్చి స్వామివారి కృప కటాక్షాలు పొందాలని కోరారు. అదే విధంగా నూతన రథ ప్రారంభోత్సవం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి, విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు రామగిరి పుల్లాచారి, గౌరవ అధ్యక్షుడు నరసింహచారి, ఉపాధ్యక్షుడు రామగిరి భావనచారి, ప్రధాన కార్యదర్శి రామగిరి అనిల్, కోశాధికారి వెలిసోజు కుమారస్వామి, సంఘ పెద్దలు రమేష్, వేణుగోపాల్, పరమేశ్వరచారి, శివ, వంశీ, వేణు, రవి, ప్రవీణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

- పలు శాఖలకు కార్యాలయాల కరువు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనం

ఖానాపురం : ఖానాపురం మండల పరిధిలోని పలు ప్రభుత్వ శాఖలకు కార్యాలయాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్థలాలు లేక నూతన భవనాల నిర్మాణాలు చేయలేకపోతున్నారు. దీంతో మండల పరిషత్ కార్యాలయానికే వచ్చి పనులు ముగించుకోని వెళ్లిపోవాల్సిన పరిస్థితి.. మండల పరిధిలో ఖాళీగా ఉన్న భవనాలను మాత్రం ఇతర శాఖలకు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితి ఉంది. మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం వెనకాలే గృహనిర్మాణ శాఖ అధికారులు వినియోగించిన ప్రభుత్వ భవనం నిరుపయోగంగా ఉంది. అలాగే తహసీల్దార్ కార్యాలయం వెనకాలే వ్యవసాయ శాఖ అధికారులు వినియోగించిన భవనం సైతం నిరుపయోగంగా ఉంది. రెండు భవనాలు ఖాళీగా ఉండడంతో వాటి చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోతున్నాయి. వాటిని వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. భవనాలు లేక మండలంలో విద్యుత్‌శాఖతో పాటు మరికొన్ని శాఖ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, మండల ప్రజా ప్రతినిధులు స్పందించి నిరుపయోగంగా ఉంటున్న ప్రభుత్వ భవనాలను ఇతర శాఖల అధికారులకు కేటాయిస్తే అందుబాటులోకి రావాలి. దీంతో పాటు ప్రజలకు సైతం ఆయా కార్యాలయాలకు రావడానికి సౌకర్యంగా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు



నర్సంపేట : నర్సంపేట పట్టణం ద్వారకపేటలో శ్రీవేణుగోపాలస్వామి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నాలుగో రోజు శనివారం కొనసాగాయి. నిత్య అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు, శ్రీధరాచార్యుల కార్యనిర్వహణలో ఆలయ చైర్మన్ గంధం నరేందర్‌గుప్తా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున సుప్రభాతసేవలో మొదలుకొని నిత్య హోమం, గరుడదీపవాహనం, బలిహరణం, హోమగుండ పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభానికి గరుడవాహన చిత్రాన్ని ఏర్పాటు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంధం లక్ష్మి–వీరభద్రయ్య, గంధం హేమలత–భిక్షపతిగుప్తా, నల్లా విజయమనోహర్‌రెడ్డి, చకిలం శారదకృష్ణమూర్తి, పాలెల్లి కళ్యాణి–వరుణ్, బూరుగు భాగ్యలక్ష్మి–సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని పేదలకు కేటాయించాలి

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని 1వ వార్డులో కబ్జాకు గురైన 20గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఇల్లు లేని ఎస్సీ పేద కుటుంబాలకు కేటాయించాలని ఎస్సీ కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీఓ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. 111/65లో 1.15గుంటల ప్రభుత్వ స్థలం ఉండగా అప్పటి తహసీల్దార్ ఎస్సీ కాలనీ బండ కార్మికుల కులస్తులకు 30గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించారన్నారు. అందులో రోడ్డు మార్గం 5గుంటల స్థలం పోగా 20గుంటల ప్రభుత్వ స్థలాన్ని కాలనీకి చెందిన ఒకరు ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నారన్నారు. అట్టి ప్రభుత్వ స్థలాన్ని గూడులేని నిరుపేదలకు ఇంటి స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నపెల్లి బాబు, కేశపాక బాబు, పులిపాక సుధర్షైయా, చిన్నపెల్లి సుధాకర్, బొటికె మధు, కేశపాక శేఖర్, భాషపాక ఉమ, కేశపక రవికుమార్, గొర్రె రఘు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ కాలనీ వాసులు

58జీఓ ద్వారా పేదలందరికి ఇళ్ల పట్టాలు

మడికొండ: అర్హులైన వారందరికి 58జీఓ ప్రకారం ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ హామీ ఇచ్చారు. మడికొండలోని ఎంఎస్‌ఆర్‌నగర్‌ను ఎమ్మెల్యే శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలు ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గుడిసెవాసులకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, కాజీపేట తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్‌ఐ సురేందర్, డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్, పల్లపు రాజేందర్, దువ్వ శ్రీకాంత్, నవీన్, వల్లెపు ఉపేందర్, బరిగల కృష్ణమూర్తి, రమేష్, రాజు, కాలనీవాసులు దేవరాజ్, శ్రీనివాసు, నరేందర్, సాయిలు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి



నర్సంపేట: సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



సంగెం: సమ్మెలో నినాదాలు చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

నర్సంపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం పిలుపు మేరకు నర్సంపేట డివిజన్‌లోని ఆరు మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మెలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ, లిఖిత పూర్వక ప్రకటన వచ్చే వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన సమ్మె

ఖానాపురం : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించి, రెగ్యులరైజ్ చేయాలని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన సమ్మె శనివారం రెండో రోజుకు చేరింది. ఈ మేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జేపీఎస్ యూనియన్ బాధ్యులు రాంబాబు, యుగేందర్, సుధాకర్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో సీఎం కేసీఆర్ జేపీఎస్‌లకు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్‌లో కలపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు అబేద, సోనీ, దేవేందర్, ఉష, హుస్సేన్, వరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంగెం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు కన్నెబోయిన రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఖానాపురంలో..

శనివారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 4సంవత్సరాల సర్వీస్ కాలాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు.గౌరవ అధ్యక్షుడు మాసాని రమేష్, ప్రధాన కార్యదర్శి బైరి స్వప్న, ఉపాధ్యక్షులు పాలకుర్తి కళ్యాణి తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

ఐనవోలు: పేదరికంలో ఉండి అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి సీఎంఆర్‌ఎఫ్ వరంగా మారిందని జెడ్పీవైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీరాములు, మధుమతి మాట్లాడుతూ వైద్య సేవల కోసం పేదలు అప్పులపాలు కాకుండా సీఎం సహాయనిధి ద్వారా సహాయం చేస్తున్నట్లు చెప్పారు. వివిధ గ్రామాలకు చెందిన 15 మంది బాధితులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు, ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్‌అలీ, బాధిత లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

గూడూరు : దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ప్రజాకర్షక పథకాలతో తెలంగాణ ప్రభుత్వం ముందు వరసలో ఉందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలో 14మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణే లక్ష్యంగా ప్రజా సంక్షేమ పథకాలతో ఆదర్శంగా ముందుకు సాగుతున్నారన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన బీజేపీ కార్యకర్త కీర్తి బాబురావు తల్లి లక్ష్మి(80) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. కాగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గాడిపెల్లి రాజేశ్వర్ రావు, చీటూరి రాజు, పెద్దూరి రాజు, కొండేటి సత్యం, మల్లెపాక అనిల్ తదితరులు ఉన్నారు.

పరామర్శ

చెన్నారావుపేట : మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన రాకేష్ మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని సర్పంచ్ తూటి పావని శనివారం పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పులిచేరు రాజేందర్, ఉపసర్పంచ్ బానోత్ వీరన్న, వీరస్వామి, వీరు పాల్గొన్నారు.

‘ఈ ఇంటి ఓట్లు అమ్మబడవు’



చెన్నారావుపేట : ‘నేను మరల పుడతాను.. డబ్బు, మద్యం, బహుమతులను పంచే దుర్మార్గమైన చర్యలను పాతరపెట్టే రోబోలను తయారు చేసి చంపేస్తాను.. భారత మాత కన్నీటి చుక్కను తుడుస్తాను’ అనే నినాదంతో ఈ ఇంటి ఓట్లు అమ్మబడవు అంటూ చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన ఓ ప్రైవేట్ ఉపాధ్యాయుడు అలువాల నవీన్‌కుమార్(నాని) తన ఇంటి గోడకు శనివారం ప్లెక్సీని ఏర్పాటు చేశారు. దీంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది.